# నేటి నుంచి 'ఎంజీఐటీ'లో నీసెట్-2019

**నార్సింగ్, సెప్టెంబర్ 19 (ఆంధ్రజ్యోతి):** గండిపేటలోని ఎంజీఐటీ కళాశాల్లో నీసెట్-2019 పేరుతో శనివారం జాతీయ స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం ప్రారంభమైయ్యే ఈ సెమినార్‌లో న్యాట్ డైరెక్టర్ జనరల్ భిక్షపతి పాల్గొని ప్రారంభిస్తారని, ఇతర ప్రముఖులు పాల్గొంటారని, శనివారం సెమినార్‌కు యూజీసీ డైరెక్టర్ కె. విశ్వనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఆయనతో పాటు సీబీఐటీ కళాశాల చైర్‌పర్సన్ డి. సంధ్యశ్రీ, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయశంకర్ పాల్గొంటారని కళాశాల వారు ఓ ప్రకటలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి ABN Fri, 20 September 2019
https://epaper.andhrajyothy.com/c/4

# గండిపేటలో ఎంజీఐటీ సివిల్ ఇంజనీరింగ్ పై సెమినార్



సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ మాలకొండారెడ్డి

**నార్సింగ్, సెప్టెంబర్ 20 (ఆంధ్రజ్యోతి):** గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) కళాశాలలో ఇన్నోవేషన్స్ సివిల్ ఇంజినీరింగ్ అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ జనరల్ కె. భిక్షపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం డాక్టర్ మాలకొండారెడ్డి, వీవీ. నారాయణ, ఎల్ అండ్ టీ ప్రాజెక్టు మేనేజర్ రవీందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయశంకర్, డిపార్ట్‌మెంట్ హెడ్ కేవీ.రమణారెడ్డి, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 21 September 2019
https://epaper.andhrajyothy.com/c/438

# 'ఎంజీఐటీ'లో నేటినుంచి సదస్సు

**మణికొండ:** గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాలలో శుక్ర, శనివారాల్లో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ త్రూ సస్టైనబుల్ టెక్నాలజీ' పేరుతో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.జయశంకర్ తెలిపారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రముఖ శాస్త్రజ్ఞులు, అధ్యాపకులు, పరిశోధకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. సివిల్ ఇంజనీరింగ్, నిర్మాణ రంగంలో నూతన ఆవిష్కరణల గురించి ఉపన్యాసాలు ఉంటాయన్నారు. ముఖ్యఅతిథిగా నాక్ డైరెక్టర్ జనరల్ కె.భిక్షపతి హాజరవుతున్నారన్నారు.

సాక్షి Fri, 20 September 2019
https://epaper.sakshi.com/c/43

# పర్యావరణమిత్ర ఉత్పత్తులు తయారు చేయాలి



మాట్లాడుతున్న డైరెక్టర్ జీకే విశ్వనాథ్

**నార్సింగి:** ప్రకృతికి హానిచేయని ఉత్పత్తుల తయారీకి ఇంజినీర్లు కృషి చేయాలని జేఎన్‌టీయూహెచ్ యుజీసీ-హెచ్ఆర్‌డీసీ డైరెక్టర్ జీకే విశ్వనాథ్ అన్నారు. గండిపేట ఎంజీఐటీ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్స్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్ త్రూ సస్టయినబుల్ టెక్నాలజీస్' అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజు అంతర్జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు తగిన విధంగా ఉన్నప్పుడే ఆయా ఉత్పత్తులు ఆదరణ పొందుతాయన్నారు. కళాశాల డీఅండ్‌పీ చైర్‌పర్సన్ సంధ్యశ్రీ మాట్లాడారు. ప్రిన్సిపల్ డా. కె. జయశంకర్, డా. కె. వి. రమణారెడ్డి, డా. కృష్ణారెడ్డి, పి. శారద, సీ.ఎం. శారద పాల్గొన్నారు.

# పర్యావరణహితమైన నిర్మాణాలకే ఆదరణ




**మాట్లాడుతున్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ రాష్ట్ర డైరెక్టర్ భిక్షపతి**

- యువ ఇంజనీర్లు నూతనంగా ఆలోచించాలి
- నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ రాష్ట్ర డైరెక్టర్ భిక్షపతి

**మణికొండ:** ప్రపంచవ్యాప్తంగా పర్యావరణహితమైన, ప్రకృతి సిద్ధమైన నిర్మాణాలకే ఆదరణ పెరుగుతుందని, ఆ దిశగా యువ ఇంజనీర్లు కృషిచేయాల్సిన అవసరం ఉందని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ రాష్ట్ర డైరెక్టర్ కె. భిక్షపతి అన్నారు. శుక్రవారం గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇన్నోవేషన్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ త్రూ సస్టైనబుల్ టెక్నాలజీ' అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సహజ సిద్ధమైన వనరులను కాపాడుకుంటూ పర్యావరణహితమైన నిర్మాణాలను చేపట్టాలన్నారు. కొత్త కొత్త ఆలోచలనలతో నిర్మాణాలను చేపడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇంజనీర్లు పోటీపడుతున్నారని, వారికి ధీటుగా యువ ఇంజనీర్లు నూతనంగా ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు డాక్టర్ వి. మాలకొండారెడ్డి, ఎల్‌అండ్‌టీ ప్రాజెక్టు మేనేజర్ రవీందర్‌రెడ్డి, వీవీ. నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. జయశంకర్, హెచ్‌ఓడీ కేవీ రమణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 21 September 2019
https://epaper.sakshi.com/c/43834253

# పర్యావరణ హితమైన నిర్మాణాలు జరుపాలి




సమావేశంలో మాట్లాడుతున్న కె.భిక్షపతి

**మణికొండ, నమస్తే తెలంగాణ :** సహజ సిద్ధమైన వనరులను కాపాడుకుంటూ, పర్యావరణ హితమైన నిర్మాణాలు జరుపాలని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్ జనరల్ కె.భిక్షపతి విద్యార్థులకు సూచించారు. గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇన్నోవేషన్స్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు ప్రకృతి సిద్ధమైన నూతన విధానాలను అలవర్చుకుని ముందుకెళ్లాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ మాలకొండారెడ్డి, వీవీ నారాయణ, ఎల్‌అండ్‌టీ ప్రాజెక్టు మేనేజర్ రవీందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.జయశంకర్, సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ కేవీ రమణారెడ్డి, దేశంలోని ప్రముఖ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Sat, 21 September 2019
https://epaper.ntnews.com/c/43834778

# నిర్మాణరంగంలో సరికొత్త ఆవిష్కరణలు రావాలి

- కాళేశ్వరం ప్రాజెక్టు సరికొత్త ఆవిష్కరణ
- జేఎన్‌టీయూహెచ్ డైరెక్టర్ జీకే విశ్వనాథ్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 21 (**ఆంధ్రజ్యోతి**): నిర్మాణరంగంలో సరికొత్త ఆవిష్కరణలు రావాలని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని జేఎన్‌టీయూహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ జీకే విశ్వనాథ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు సరికొత్త ఆవిష్కరణగా నిలుస్తుందన్నారు. గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) కాలేజీ ఆడిటోరియంలో శనివారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నేషనల్ కాన్ఫరెన్స్‌ను 'సివిల్ ఇంజనీరింగ్ సుస్థిర టెక్నాలజీలో ఆవిష్కరణలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. రాష్ట్రంలోని పలు కాలేజీల విద్యార్థులు, వివిధ సంస్థల ప్రతినిధులు తమ పరిశోధనలపై పేపర్ ప్రజెంటేషన్ చేశారు. 75 టెక్నికల్ పేపర్స్ రాగా, అందులో 48 పేపర్లను టెక్నికల్ కమిటీ ఆమోదించింది. ఇందులో ముఖ్యంగా ఈకో ఫ్రెండ్లీ మెటీరియల్స్, కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, గ్రీన్‌బిల్డింగ్ అండ్ ఇన్నోవేషన్ స్ట్రక్చర్, ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్‌లలో సుస్థిరాభివృద్ధి, వాటర్‌మేనేజ్‌మెంట్, నానో టెక్నాలజీ తదితర అంశాలవారిగా పేపర్లను ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రొఫెసర్ జీకే విశ్వనాథ్ మాట్లాడుతూ నిర్మాణరంగంలో రోజు రోజుకు అనేక మార్పులు వస్తున్నాయని తెలిపారు. గతంలో ఇంటి నిర్మాణానికి కొన్నేళ్ల సమయం పడుతుండగా, ప్రస్తుతం రోజుల్లోనే ఇళ్లను నిర్మిస్తున్నారని తెలిపారు. భారీ యంత్రాలు వచ్చిన తర్వాత పనులన్నీ వేగవంతమయ్యాయని చెప్పారు. ఎంజీఐటీలో నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించడం పట్ల అధ్యాపకులను, యజమాన్యాన్ని అభినందించారు. వృత్తివిద్యా కాలేజీల్లో పరిశోధనకు ప్రాధాన్యతివ్వాలని, సరికొత్త ఆవిష్కరణలకు విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ఇంజనీరింగ్ అధ్యాపకులు సైతం పరిశోధనలు చేయాలని, విద్యార్థుల ఆకాడమిక్‌లో మంచి వాతావరణం కలుగుతుందని చెప్పారు. పాఠశాల విద్యలో మాదిరిగా రోటిన్‌గా తరగతులు జరుపకుండా, సెమినార్లు, వర్క్‌షాప్, చర్చగోష్ఠిలు, సమ్మిట్లు తదితర నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీబీఈఎస్ డీవీ కమిటీ చైర్‌పర్సన్ డి.సంధ్యశ్రీ, ఎంజీఐటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయశంకర్, సివిల్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కేవీ రమణారెడ్డి, ప్రొఫెసర్ కేవీ కృష్ణారెడ్డి, శ్రీపార్వతి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Sun, 22 September 2019
https://epaper.andhrajyothy.com/c/43881431